

నల్లగొండ

సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

08 గురువారం అక్టోబర్ 2026 పేజీలు: 3


# పోరాట స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి



● పల్లా వెంకటరెడ్డి

**సత్యనిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** రైతంగా పోరాట స్ఫూర్తిని యువత అలవార్చుకోవాలి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మేదరమెట్ల సీతారామయ్య 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీతారామయ్య కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భూమి, రైతుల హక్కులు, పేద ప్రజల కోసం నాటి యోధులు చేసిన పోరాటాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.రైతాంగ సమస్యల పరిష్కారం. కోసం. సీతారామయ్య చూపిన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీరు, వ్యవసాయానికి అవసరమైన వనరులు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సీతారామయ్య ఆశయాలను కొనసాగిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని వారు పేర్కొన్నారుఈ అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ హుజుర్నగర్ మండల కార్యదర్శి పోసలబోయిన హుస్సేన్ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య ఉప సర్పంచ్ యానాల సోమయ్య దోసపాటి బిక్షం బొల్లిపల్లి శ్రీనివాస్ మండవ సైదులు యానాల బిక్షమయ్య సారెడ్డి సైదిరెడ్డి వార్డు నెంబర్ శ్రీకాంత్ ములకలపల్లి కాశయ్య రాంబాబు యల్లావుల నారాయణ గుండెపురి సైదులు పుట్టల లక్ష్మయ్య పోలేపల్లి వెంకన్న పాల్గొన్నారు.

# పత్తి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన




**క్లోజర్ స్పేసింగ్, అధిక సాంద్రత సాగుపై రైతులకు శిక్షణ**

**మర్రిగూడ (సత్య నిష్ఠ):**మండల పరిధిలోని కొందూరు గ్రామంలో పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు శాస్త్రీయ సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'కపాస్ కాంతి మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ... రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి తక్కువ ఖర్చుతో మెరుగైన దిగుబడులు సాధించాలని సూచించారు. పత్తిలో క్లోజర్ స్పేసింగ్ (సరియైన విత్తన దూరం) పాటించడం ద్వారా మొక్కల సంఖ్యను సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. దీనివల్ల పంట పెరుగుదల, కలుపు నియంత్రణ, ఎరువుల సమర్థవంతమైన వినియోగం మరియు పురుగు–తెగుళ్ల యాజమాన్యం సులభమవుతుందని వివరించారు. నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని కోరారు. అనంతరం గ్రామంలో అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తున్న రైతుల పొలాలను అధికారులు పరిశీలించారు. పంట ఎదుగుదల, విత్తన దూరం, యాజమాన్య పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొందూరు గ్రామ సర్పంచ్ ఆంబోతు సీతారాశీ నాయక్ , ఉప సర్పంచ్ యాదయ్య , మండల వ్యవసాయ అధికారి సాహస్, తమ్మడపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి నాగస్వాతి, ఏటీఎంఏ జయంతి మరియు రైతులు జంగయ్య , మారారెడ్డి, శ్రీశైలం , రమేష్ , సాలర్జంగ్, నర్సింహ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జెవివి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా కన్వీనర్ వైవి**



**కోదాడ అక్టోబర్ 7 సత్యనిష్ఠ:** ఈ నెల, అక్టోబర్ 10 ,11 తేదీల లో హైదరాబాద్ లో జరుగు ఆరవ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభ లను విజయ వంతం చేయాలని, సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఈ మహాసభ లకు జన విజ్ఞాన వేదిక ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు హాజరవు తున్నారని గత కార్యక్రమాలను సమీక్షించు కొని భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించు కోనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు. ఎంపిక చేసిన ప్రతి నిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక అనేది ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించ డానికి మరియు మూఢ నమ్మకాల ను అరి కట్టడానికి కృషి చేస్తున్న ఒక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థ, ఈ సంస్థ నిర్వ హించే ముఖ్యమైన కార్యక్రమాలు మరియు కార్య కలాపాలు విద్యా మరియు విద్యార్థుల కార్యక్రమాలు

**చెకు ముకి సైన్స్ సంబరాలు:** పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జిల్లా, రాష్ట్ర స్థాయి లలో సైన్స్ క్విజ్ పోటీ లు మరియు ప్రదర్శనలు నిర్వహిస్తారు. చెకు ముకి సైన్స్ మాస పత్రిక పిల్ల లలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ సైన్స్ పత్రిక ను ప్రచురిస్తుంది. సైన్స్ ప్రయోగాల పోటీలు, ఆన్ లైన్ మరియు ఆఫ్లైన్ మార్గాల్లో విద్యార్థుల కు సైన్స్ మోడల్స్ , ప్రయోగాల వీడియో పోటీలు నిర్వ హిస్తుంది. మూఢ నమ్మకాల నిర్మూలన , అవగాహన చేత బడులు, బాబాల మోసాల బట్ట బయలు, మంత్రాలు, తంత్రాలు, బాబాల పాచికలు , అద్భుతాల వెనుక ఉన్న విజ్ఞానాన్ని (మేజిక్ వెనుక సైన్స్) ప్రజలకు ప్రదర్శించి మూఢ నమ్మకాలను అరికడుతుంది. అని తెలిపారు. ఖగోళ విజ్ఞాన ప్రచారం, గ్రహణాలు, తోక చుక్కలు వంటి ఖగోళ వింతలపై ఉన్న అపోహలను తొలగించి, టెలిస్కోప్ ల ద్వారా ప్రజల కు వాటిని వీక్షించే అవకాశం కల్పిస్తుందనీ. సామాజిక, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు సాంస్కృతిక కళాయాత్రలు: నాటకాలు, వీధి నాటకాలు, పాటలు మరియు కళారూపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, అక్షరాస్యత మరియు సామాజిక అంశాలపై ప్రచారం చేస్తుందనీ. ప్రజా ఆరోగ్యం మరియు పర్యావరణం, ఉచిత వైద్య శిబిరాలు, మూలికా వైద్యం పై అవగాహన, మరియు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ పై సదస్సులు నిర్వహిస్తుంది. అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమాలు, గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అక్షరాస్యత పెంపు మరియు సారా వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది. సెమినార్లు, ప్రచురణలు వర్తమాన సామాజిక, సైన్స్, వ్యవసాయ మరియు ఆర్థిక అంశాలపై నిపుణుల తో సెమినార్లు, వెబ్నార్లు నిర్వహిస్తుందనీ. సామాన్యుల కు సైన్స్ సులభంగా అర్థమయ్యేలా పుస్తకాలు మరియు కర పత్రాల ను ప్రచు రిస్తుందనీ వీరాంజ నేయులు (వై వి) తెలిపారు.

# విద్యుత్ కోతలను నిరసిస్తూ కోదాడ సబ్ స్టేషన్ ముందు ధర్నా




**కోదాడ-అక్టోబర్ 7 (సత్యనిష్ఠ)** విద్యుత్ కోతలతో వరి పైరులు ఎండి పోతున్నాయని నిరసిస్తూ కోదాడ సబ్ స్టేషన్ ముందు అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలతో ఎండి పోయిన రైతుల ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి ఎండి పోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నప్పుడు మా పట్ల పక్షపాతం ఎందుకు అంటూ రైతులు నిలదీశారు. ఉద్యోగస్తులు లోనికి వెళ్ల కుండా ట్రాక్టర్లను అడ్డుపెట్టి నిరసన తెలిపారు.

## విబిజీ రామ్ ద్వారా మ్యాజిక్ డ్రైన్ పనులకు శంకుస్థాపన




**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్‌పురం మండలం వడ్డీగూడెం గ్రామపం చాయతి రేఖ పల్లి బీసీ కాలనీలో ఎంపీడీఓ ఇమాన్యూల్ ఏపీవో ఎంరెడ్డి బాబు విబిజీ రామ్ మ్యాజిక్ డ్రైన్ పనులను శంకు స్థాపన చేశారు విఆర్ పురం మండలంలో విబిజీ రామ్ మ్యాజిక్ డ్రైన్ పనులు సుమారు ఒక కిలో మీటర్ వరకు చెప్పాడుతామని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పూనెం సరోజినీ మాజీ జడ్పీటీసీ వాళ్ళ రంగా రెడ్డి టీడీపీ మండల అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్ జన సేన మండల అధ్యక్షులు సాయి కృష్ణ బిజెపి నాయ కులు రాంబాబు పిసా కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహిద్దాం

**కోదాడ - అక్టోబర్ 7 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజక వర్గం లోని జర్నలిస్టులందరూ ఐక్యంగా భాగస్వాములు కావాలనీ మీడియా మిత్రులందరికీ తెలియజేయుచున్నము, కోదాడ నియోజక వర్గంలో డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాపై ప్రజల్లో, ముఖ్యంగా యువత మరియు విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు మీడియా మిత్రులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యం లో కోదాడ నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యం లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వ హించాలని నిర్ణయించు కోవడం జరిగింది. సమాజం లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచడం, విద్యార్థుల్లో చైతన్యం తీసుకు రావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కోదాడ నియోజక వర్గ పరిధి లో సుమారు 100 నుంచి 120 మంది వరకు మీడియా మిత్రులు వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం




లో భాగస్వాములై, జర్నలిస్టుల ఐక్యత ను చాటడం తో పాటు సమాజం పట్ల మన బాధ్యత ను చాటాలని కోరు తున్నాము. ఈ భారీ అవగాహన ర్యాలీకి కోదాడ ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐ లు మరియు సంబంధిత పోలీసు అధికారుల ను లిఖిత పూర్వకంగా ఆహ్వానించి, వారి సహకారం మరియు సమన్వయం తో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరు తున్నాము. అదే విధంగా కోదాడ పట్టణం లోని అన్ని కళాశాల ల విద్యార్థులు, యువతీ యువకులు, విద్యా సంస్థల ప్రతి నిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజల ను కార్యక్రమం లో భాగస్వాము లను చేసి పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహిస్తే మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా సమాజానికి బలమైన సందేశం వెళ్లే అవకాశం ఉంటుంది. "డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి -- యువత భవిష్యత్తును కాపాడాలి"అనే నినాదం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.. మాదక ద్రవ్యాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిద్దాం. జర్నలిస్టు లు కేవలం వార్తల ను ప్రజల కు అందించడమే కాకుండా సమాజ హితం కోసం అవసర మైన అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం లో కూడా ముందుండాలి. అందుకే కోదాడ నియోజక వర్గం లోని ప్రతి మీడియా మిత్రుడు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయ వంతం చేయాలని మనసు స్ఫూర్తిగా కోరు తున్నాము. అందరం కలిసి ముందడుగు వేద్దాం. మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేద్దాం. యువత భవిష్యత్తును కాపాడుదాం. కోదాడ జర్నలిస్టుల ఐక్యత ను చాటుదాం. జర్నలిస్ట్ పేరు ను నిల బెట్టుకుందాం. కావున కోదాడ నియోజక వర్గం లోని మీడియా మిత్రులందరూ ఏకతాటి పైకి వచ్చి ఈ భారీ అవగాహన ర్యాలీ నిర్వహణ కు సహకరించాలని కోరుతున్నాము. కోదాడ నియోజకవర్గ మీడియా మిత్రులు పాల్గొనాలని కోరారు.

## షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

**కోదాడ - అక్టోబర్ 7 (సత్యనిష్ఠ)** హుజూర్ నగర్సీఎస్ పరిధి సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీనివాస రెడ్డి అధ్వర్యం లో షి టీమ్ సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థుల కు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజం లో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసు కోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసు కోవద్దని కోరినారు. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియ జేశారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్య కరమైన పదజాలం తో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటు వంటి చర్యల కు పాల్పడిన కఠినంగా శిక్షించ బడతారని హెచ్చ రించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల గురించి, షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ గీతా భాయ్, షి టీమ్ మహిళా కానిస్టేబుళ్ళు సాయి జ్యోతి, సౌజన్య, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ మోరిశెట్టి నాగేశ్వరరావు మృతి

**నల్లగొండ-అక్టోబర్ 7( సత్య నిష్ఠ )**

నల్లగొండ పట్టణానికి చెందిన మాజీ కార్పొరేటర్, మాజీ బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మోరిశెట్టి నాగేశ్వరరావు అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. మోరిశెట్టి నాగేశ్వరరావు గతంలో 36వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలందించడంతో పాటు, బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు చేరువయ్యారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మోరిశెట్టి నాగేశ్వరరావు మృతితో నల్లగొండ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు పత్రాలు పంపిణీ

**ఉత్తమ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు, గ్రామస్థులు**

**కోదాడ - అక్టోబర్ 7, (సత్యనిష్ఠ)** కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తం పద్మావతి రెడ్డి వారి ఆదేశాల మేరకు మునగాల మండలం సీతానగరం గ్రామం లో అర్హులైన 17 మంది లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాధవత వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాసర్ల కోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు, గ్రామస్థులు కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తం పద్మావతి రెడ్డి, మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇన్‌చార్జ్ ఎంపీడీవో నరేష్, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు సతీష్, ఓరుగంటి రవి, కాంగ్రెస్ నాయకులు షేక్ పాషా, గోగుల లక్ష్మణ్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలపై అదనపు భారం

- ఈఆర్సీ ద్వారా ట్రూ యాప్ పెట్టి సుమారు 5,400 కోట్ల రూపాయలు
- విద్యుత్ భారాన్ని బలవంతంగా ప్రజల నుంచి వసూలు చేసేందుకు ప్రభుత్వం కుట్ర
- భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదు
- విందులు, విహార యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు
- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారు
- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ – అక్టోబర్ 7 (సత్యనిష్ట):** కోదాడ కోదాడ పట్టణంలోని దుర్గాపురం గ్రామంలో మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. ఆర్భాటాలు , అవినీతి అబద్దాలతో అవగాహన రాహిత్యంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, ప్రస్తుత కరువు కాలంలో సాగునీరు, కరెంటు, సరైన యూరియా, రైతుబంధు లేక రైతులు అప్పుల పాలవు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో కన్వర్టర్లు, జనరేటర్లు లేకుండా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తే, నేడు రైతులు తమ పంటను కాపాడు కోవడానికి రోజుకు వేల రూపాయలు ఖర్చు చేసి డీజిల్ పోసు కోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. పెట్టుబడి కోసం అప్పులు చేసి, పంటలు ఎండిపోయి రైతు నడి రోడ్డు మీద విలపిస్తుంటే ఈఆర్సీ ద్వారా సుమారు 5,400 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని బలవంతంగా ప్రజల నుంచి వసూలు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన ఆరోపించారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితం అని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లు కట్టించు కుంటూ సామాన్యులను మోసం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ కోతల తో రైతులను ఇబ్బంది పెడితే గతంలో బషీర్ బాగ్ వద్ద జరిగిన పోరాటాన్ని గుర్తుంచు కోవాలని హెచ్చరించారు. పెంచిన బిల్లులను వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించ వద్దని ఆయన తెలియ చేసారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగ జారిందని, కనీసం సచివాలయం లో పని చేసే ఉద్యోగులకు మంచినీళ్ల బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించ లేక పోయిందని విమర్శించారు. బిల్లులు రాక పోవడం తో కాంట్రాక్టర్ మంచి నీళ్ల సరఫరాను నిలిపి వేశారని తెలిపారు. కాంట్రాక్టర్లు తమ బిల్లుల కోసం సచివాలయం లో ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని, 20 శాతం కమీషన్ ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. గురుకుల పాఠశాలల్లో చదువు కుంటున్న దళిత, బహుజన విద్యార్థుల కు కనీస పౌష్టికాహారం అందడం లేదని, దీంతో వారు ఆసుపత్రుల పాలవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు జేబులు నింపు కోవడానికి, విద్యార్థుల కు ఏమాత్రం సరిపోని సైజుల్లో బూట్లు, యూనిఫామ్స్ అంట గడుతున్నారని మండి పడ్డారు. కోదాడ ప్రభుత్వ పాఠశాల్లో 600 మంది పిల్లలకు కనీసం వంటగది కూడా నిర్మించ లేక పోయారని విమర్శించారు. కల్యాణ లక్ష్మి, పెన్షన్లు వంటి పథకాలను ప్రభుత్వం అటకెక్కించిందని ఆరోపించారు. ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలు, అబద్ధాలు, అవినీతి తోనే పాలన సాగిస్తోందని విమర్శించారు. కావున హిట్లర్ తరహా లో పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉప సంహరించు కోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, మరియు సామాన్యులకు ఏమాత్రం మేలు చేయని ఈ అనుభవ రాహిత్య ప్రభుత్వానికి, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా చెంప పెట్టు లాంటి తీర్పు నివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మసీదులకు ప్రతినెల 20వేలు చొప్పున నిధులు మంజూరు చేయాలి

- జిమెయిల్ ద్వారా సీఎంకు వినతి పత్రం అందించిన ఎండీ మజ హర్

**కోదాడ -అక్టోబర్ 7 (సత్య నిష్ఠ )** కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఎండి మజహర్ ఈరోజు శ్రీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జిమెయిల్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో గల దారిద్ర్యరేఖకు దిగుబడిన ఏరియాలలో గల



మసీదులకు మెయింటినెన్స్ కొరకు అనగా కరెంటు బిల్లులు వాటర్ బిల్లులు శానిటరీ మొదలైన వసతుల కొరకు మసీదులు మెయింటినెన్స్ చేయుటకు ఇబ్బంది అవుతున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వక్ బోర్డు ద్వారా ప్రతినెల 20వేల రూపాయలు మంజూరు చేయాలని వినతి పత్రం జిమెయిల్ ద్వారా అందించడం జరిగింది.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన మేడి హరికృష్ణ




**చిట్యాల–అక్టోబర్ 7( సత్య నిష్ట):** మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలో ఈ నెల 4వ తేదీన త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చిట్యాల మండలానికి చెందిన గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అభినందించి సన్మానించారు. ఈ పోటీల్లో గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన కొత్తపల్లి సహస్ర బాలికల విభాగంలో, షేక్ సోను సోహల్ బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా బుధవారం మేడి హరికృష్ణ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయుల సమక్షంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు త్రోబాల్‌లను బహూకరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని మేడి హరికృష్ణ ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె. వేణుగోపాల్ రెడ్డి వ్యాయమ ఉపాధ్యాయుడు జి. రాము మరియు ఉపాదాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టాటిస్టిక్స్ ఫర్ ఎకనామిక్స్ ఆవిష్కరణకు హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం



**హైదరాబాద్–అక్టోబర్ 7( సత్యనిష్ట):** నిజాం కాలేజీ హైదరాబాద్‌లో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఆర్థిక, సామాజిక విశ్లేషణ నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ పబ్లికేషన్ ప్రచురి ంచిన స్టాటిస్టిక్స్ ఫర్ ఎకనామిక్స్ పుస్తక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరే శం హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మేధావుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ డైసీ, చేవెళ్ల డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ మాలిక్, రిటైర్డ్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ నిజాం కాలేజీ ఉపన్యాసకులు డా. రంజిత్, డా. యుగంధర్, డా.రిజ్వానా, డా. నాగరాజు, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ సెక్రటరీ సుల్తానా పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా.అక్కెనపల్లి మీనయ్య ఎకనామిక్స్ విద్యార్థులకు అందిస్తున్న సేవలకు ఘనంగా సన్మానించారు.

# కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- **చౌగాని సీతారాములు జిల్లా ప్రధాన కార్యదర్శి**



**నలగొండ-సత్యనిష్ఠ :** కేజీ కేఎస్ 69వ వార్షికోత్సవ సభ జయప్రదం చేయాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను బుధవారంఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు అవుతుంది 1957 అక్టోబర్ 19న గార్లలో ఏర్పడిన సంఘం గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అనేక విజయాలు సాధించింది వీటిని యాది చేసుకుంటూ ఈనెల 14వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య కళానిల యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్. చేశా రు. ఈరోజు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన స్థానిక వృత్తిదారుల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగానే సీతారాములు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇస్తామని వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇస్తామని ఈ జిల్లాలో కొత్తపింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు వృత్తిలో ఆధునికరణ పద్ధతులు తీసుకురావాలని అన్నారు చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని జిల్లాలోఈత నీర తాటి ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించా లని పెన్షన్ 4000 ఎక్స్రేసే 10 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల కోసం జరుగుతున్న వార్షికోత్సవాల సభకు ఈ జిల్లాలోని సొసైటీ అధ్యక్షులు టిఎప్టి బాధ్యతలు గౌడ గీతా కార్మికులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఊ కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింగ్ సైదులు కాసాని సత్తయ్య మాదా శ్రీనివాస్ కల్లూరి కంఠమహేశ్వర్ లింగయ్య సోమయ్య.వెంకన్. చిత్ర లక్ష్మయ్య చెట్ల నాగరాజు పనస చంద్రయ్య వనం లింగయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ యాత్రలో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు..



**విఆర్ పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా పోలవరం నిర్వాసితుల పునరావాసం, పోడు భూముల హక్కులు, మన్యం ప్రజల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్ల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 1న ఎటపాకలో ప్రారంభమైన మోటార్ సైకిల్ యాత్ర 5న చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నాతో ముగిసిందని సిపిఎం నాయకులు తెలిపారు. యాత్రకు సహకరించిన ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు, మహిళలకు సిపిఎం మండల కమిటీ ధన్యవాదాలు తెలిపింది. బుధవారం రేఖపల్లి బొప్పెన భీమయ్య కార్యాలయంలో సిపిఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ యాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, మీడియా మిత్రులకు యాత్రికులకు భోజనం, టిఫిన్ తదితర సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాత్ర విజయవంతానికి వివిధ గ్రామాల్లో ప్రజలు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు అందించిన మద్దతు తమకు మరింత బాధ్యతను పెంచిందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంక్కు సత్తిబాబు కారం. సుందరయ్య తొర్రెం. బాబురావు మండల నాయకులు వడ్లది. రమేష్ సిరపు. తాతబాబు తదితరులు పాల్గొన్నారు..

## చామలపై దుష్ప్రచారం తగదు:పర్వతం వేణు

**నల్లగొండ-అక్టోబర్ 7 ( సత్య నిష్ఠ):** బిఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను బయటపెడుతున్నందుకే చామలపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పర్వతం వేణు ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన ఒక నిక్కార్చైన కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎంపీ గారు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిపై టిఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సింది అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని బయట పెట్టినందుకు టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకో లేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



**నల్గొండ-అక్టోబర్ 7 ( సత్య నిష్ఠ):** రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా నల్గొండ ప్రసూతి మరియు స్త్రీ వైద్యుల సంఘం (ఫోగ్సి) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న ఉదయం 10 గంటలకు నల్గొండలోని దీప్తి నర్సింగ్ కాలేజీలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో NALOGS అధ్యక్షురాలు డా వసంత కుమారి నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన సాధారణ ప్రమాద కారకాలు, హెచ్చరిక లక్షణాలు మరియు మహిళలు తమ రొమ్ముల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. NALOGS కార్యదర్శి డా. రాజేశ్వరి ప్రవీణ్ మాట్లాడుతూ, సమాజంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో నర్సింగ్ విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు రొమ్ము ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలని, అనుమానాస్పద లక్షణాలను గుర్తించి, వెంటనే వైద్యులను సంప్రదించేలా ప్రోత్సహించాలని సూచించారు. డా. విశ్వజ్యోతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కార్యక్రమానికి తమ సహకారం అందించారు. ఈ సందర్భంగా రొమ్ములో కొత్తగా గడ్డ ఏర్పడటం, రొమ్ము పరిమాణం లేదా ఆకారంలో మార్పులు రావడం, చర్మం లేదా చనుమొనలో మార్పు లు, అసాధారణమైన చనుమొన స్రావం రావడం, చంకలో వాపు లేదా గడ్డ కనిపించడం వంటి హెచ్చరిక లక్షణాల గురించి వివరించారు. వయస్సు మరియు వ్యక్తిగత ప్రమాద కారకాలను బట్టి అవసరమైన రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకో వడం కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య సేవలందించే నర్సింగ్ విద్యార్థులు సమాజంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఆరోగ్య అవగాహన రాయబారులుగా పనిచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఇందులో డైరెక్టర్ కొండేటి మల్లయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ జయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.